

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
8 పేజీలు | గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com



వార్డుల్లో ఎమ్మెల్యే రామన్నకు అపూర్వ స్వాగతం

- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న ప్రచారం
- కాలనీల్లో అడుగడుగునా ఆదరణ

8లో...



బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు
- లక్షెట్టిపేట్‌లో ఎన్నికల ప్రచారం

2లో...



బోథ్ గడ్డపై..ఎవరి జెండా..?

- ప్రధాన పార్టీల మధ్య నువ్వా-నేనా అనే రీతిలో సమరం
- హ్యాట్రిక్ కోసం బీఆర్ఎస్, తొలి విజయం కోసం కాంగ్రెస్, బీజేపీల తాపత్రయం
- పల్లెల్లో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు
- గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న వైనం

ఆదిలాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా అందులో ఒకటి బోథ్. ఈ నియోజకవర్గం అనేక ఏండ్ల నుంచి గిరిజనులకు రిజర్వ్ చేయబడటంతో ఇక్కడ వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాజాగా ఎన్నికల్లోనూ మూడు ప్రధాన పార్టీలు నువ్వా-నేనా అనే రీతిలో తలపడుతున్నాయి. ఆధిపత్యం సాధించేందుకు ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి వరుసగా రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తోంది. ఈ నియోజకవర్గంలో గత 40ఏండ్లుగా ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ తొలి విజయాన్ని నమోదు చేయాలని భావిస్తోంది. బీజేపీ సైతం ఇదే ఆకాంక్షను వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ముమ్మర ప్రచారం చేపడుతున్న అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. వీరితో పాటు రిజిస్ట్రేషన్ పార్టీల తరపున పోటీ చేసేవారితో పాటు స్వతంత్రులు సైతం ఓట్లు చీల్చే అవకాశం కనిపిస్తోందనే చర్చ జరుగుతోంది. బోథ్ గడ్డపై ఈ సారి ఏ పార్టీ జెండా ఎగురవేస్తుందోననే ఆసక్తి నెలకొంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి





వివరాలు..2లో...

గొర్రెల కాపరులపై అటవీశాఖ అధికారి దాడి

- పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- సస్పెండ్ చేయాలని నాయకుల డిమాండ్



నవతెలంగాణ-జన్నారం

గొర్రెల కాపరులపై అటవీశాఖ అధికారి దాడి చేసిన ఘటనపై యాదవ సంఘం నాయకులు మండిపడుతున్నారు. మండలంలోని లింగయ్యపల్లె గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు జక్కుల మొగిలి, ఐలయ్య తమను బీట్ ఆఫీసర్ సతీష్ విచక్షణరహితంగా కొట్టారని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు విలేకరులతో మాట్లాడారు. రోజులాగే తాము గొర్రెలను తీసుకొని అడవికి వెళ్లామన్నారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న బీట్ ఆఫీసర్ సతీష్ గొర్రెలను ఇక్కడికెందుకు తీసుకొచ్చారని దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. గొర్రెల తరమడంతో 20 గొర్రెలు తప్పిపోయినట్లు పేర్కొన్నారు. బాధితులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికి, కేసు నమోదు చేయించారు. దాడికి పాల్పడిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని యాదవరి

మిగతా..2లో...

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధం

- ఆదిలాబాద్ ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.

4లక్షల మందికిపైగా స్లిప్పులు అందజేత

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 4లక్షల48వేల 374 మంది ఓటర్లలో ఇప్పటివరకు 4లక్షల23వేల981 మందికి సమాచార స్లిప్పులు అందించామని, మిగిలిన వారికి త్వరితగతిన అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రేపటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తిచేసి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని పేర్కొన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే

మిగతా..2లో...

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

● ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు అన్నారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సూరారం, పాత కొమ్ముగూడెం, కొత్తకొమ్ముగూడెం, దౌడపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని, అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో పెన్షన్లు పెంచడంతో పాటు రైతులకు రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, దళితబంధు తదితర పథకాల అమలు కోసం ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరోసారి అవకాశం ఇచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తును ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరక సంఘం నాయకుల అణచివేత మంచిది కాదు



నవతెలంగాణ-జన్నారం

పెరిక సంఘం నాయకుల అణచివేత బీఆర్ఎస్ పార్టీకి మంచిది కాదని మండల పెరిక సంఘ నాయకులు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెరక కులాన్ని చిన్నచూపు చూస్తోందని, అణచివేత ధోరణి సరైన పద్ధతి కాదన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని సంఘటనలు ఉదాహరణగా చూపారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుండి గులాబీ జెండా మోసిన మండలానికి చెందిన పెరక సంఘం అధ్యక్షుడు ఎంబడి సత్యంను సొంతూరు కొత్తూరుపల్లెకు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ పిలవక అవమానపరిచారని తెలిపారు. ఈలాంటి ప్రవర్తన మార్చుకోకపోతే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం సురేష్, మోటపల్కుల రమేష్, అత్తె నగేష్, ఆకుల రమేష్, గోళ్ల శ్రీను, చుంచు లచ్చన్న, గూడ కిరణ్, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే ప్రచార సమావేశాలకు ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్త, శ్యామలదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెల కాపరులపై అటవీశాఖ అధికారి దాడి

(మొదటి పేజీ తరువాయి)

సంఘం జిల్లా నాయకులు గట్టు మహేష్, పిండి నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిలో మేత కోసం గొర్రెలను తీసుకెళ్లిన వారిపై అటవీ శాఖ అధికారి దాడి చేయడం అమానుషమన్నారు. అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యాదవులపై ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు యాదవుల పట్ల వైఖరి మార్చుకోవాలన్నారు.

బోథ్ గడ్డపై..ఎవరి జెండా..?

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

బోథ్ నియోజకవర్గంలో ఎన్నికల సమరం ఊపందుకుంది. మూడు ప్రధాన పార్టీలు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుండగా.. ఇక్కడ ఎవరు గెలుస్తారనే అనే అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు అనుకూలమైన వాతావరణం కనిపించడంతో ఎవరు విజయం సాధిస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇక్కడ రెండు సార్లు వరుసగా గెలిచిన బీఆర్ఎస్ తాజా ఎన్నికల్లో అభ్యర్థిని మార్చింది. ఈ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాథోడ్ బాపురావు స్థానంలో తాజా ఎన్నికల్లో నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న అనిల్‌జాదవ్‌కు గులాబీ అధిష్టానం టికెట్ కేటాయించింది. ఇది వరకు ఆయన కాంగ్రెస్ నుంచి రెండు సార్లు పోటీ చేసి ఓడిపోవడం.. గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి గణనీయమైన ఓట్లు సాధించడంతో గులాబీ అధిష్టానం ఈ సారి పార్టీ టికెట్ కేటాయించింది. దీంతో ఆయన గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ క్యాడర్ బలంగా ఉండటం.. ఇది వరకు ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండటం ఆయనకు సానుకూలంగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ఆయనపై ఉన్న సానుభూతి కూడా కలిసి వస్తుందని ప్రచారం జరుగుతోంది. దీంతో పాటు ఆయన సామాజిక వర్గం ఓట్లు మెజార్టీ స్థాయిలో వస్తాయనే ప్రచారం ఉంది. మరోపక్క అభ్యర్థిపై ప్రజల్లో సానుకూల వైఖరి ఉన్నప్పటికీ.. ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుల పట్ల ప్రజల్లో నమ్మకం లేకపోవడం వంటి కారణాలు ప్రతికూలంగా మారే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక కాంగ్రెస్ పార్టీ గత 40ఏండ్లలో ఈ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించలేదు. తాజా ఎన్నికల్లో తొలుత వన్నెల అశోక్‌కు టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానం తదనంతరం వివిధ కారణాలతో కొద్ది రోజుల్లోనే టికెట్‌ను మార్పు చేసి ఆడె గజేందర్‌కు కేటాయించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసిన గజేందర్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా జనంతో పరిచయాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో చేరిన ఆయన ఎన్నికల ముందు నుంచి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పోటీకి సిద్ధం కావడంతో జనంలో మంచి పేరు సాధించారు. మరోపక్క ఆయన సామాజిక వర్గం ఓట్లతో పాటు కాంగ్రెస్ ఓటు బ్యాంకు కలిసి రానుందనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందనే ప్రచారం తాజా ఎన్నికల్లో సానుకూలంగా మారుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క కొన్ని మండలాల్లో కాంగ్రెస్ క్యాడర్ బీఆర్ఎస్‌లోకి వెళ్లిపోవడం, ఒకటి, రెండు మండలాల్లో స్థానిక నాయకులతో అంతగా పరిచయాలు లేకపోవడం వంటి కారణాలు ప్రతికూలంగా మారనున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఇక బీజేపీ సైతం ఈ నియోజకవర్గంలో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం ఎంపీగా పనిచేస్తున్న సోయం బాపురావు తాజా ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీచేస్తున్నారు. 2004లో ఒక దఫా నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పరిచయాలు కలిగి ఉన్నారు. ఎంపీగా పనిచేయడంతో అన్ని మండలాల్లో క్యాడర్ ఉండటం ఆయనకు సానుకూలంగా మారనుందనే ప్రచారం ఉంది. ఆయన సామాజికవర్గం ఓట్లు కలిసి రానున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ఎంపీగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అంతగా నిధులు కేటాయించకపోవడం, ప్రజల్లోకి అంతగా వెళ్లకపోవడం వంటి కారణాలు ప్రతికూలంగా మారనున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విజయంపై సర్వత్రా ఉత్కంఠ..!

ఈ నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలు బలంగా ఉండటం, అభ్యర్థులు సైతం ప్రజలకు సుపరిచితులు కావడంతో తాజా ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీలు, అభ్యర్థులు, వారి సామాజికవర్గాల వారీగా వచ్చే ఓట్లను భేరీజు వేస్తూ విజయావకాశాలను లెక్కిస్తున్నారు. అభ్యర్థుల వారీగా అనుకూలతలు, ప్రతికూలతలపైనా తీవ్ర చర్చ సాగుతోంది. ఈ మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా ఉండటంతో చివరకు విజయం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ రేపుతోంది. ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అనిల్‌జాదవ్, ఆడె గజేందర్‌లు తొలి గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తుండగా.. మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు రిజిస్ట్రేషన్ కలిగిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సైతం గణనీయమైన సంఖ్యలోనే ఓట్లు సాధించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సర్వత్రా సాగుతోంది.

చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు చేయూత



నవతెలంగాణ-జన్నారం

తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ముందుకువచ్చాడు ఎన్నారై. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో 1992-93 బ్యాచ్‌కు చెందిన వేణుగోపాల్ గుప్తా ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డాడు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని రూ.2.50లక్షలతో వంటశాల, స్టేజ్ నిర్మాణానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. తాను చదువుకున్న పాఠశాలకు చేయితనందించిన మల్యాల వేణుగోపాల్‌ను ఉపాధ్యాయులు, చిన్ననాటి మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు సర్పంచ్ జక్కు భూమేష్, నరేందుల గోపాలకృష్ణ, గోలి లచ్చన్న, అహ్మద్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వేమనపల్లి: మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా బుధవారం సందర్శించారు. మండల కేంద్రంతో పాటు నీల్వాయి, క్యాతనపల్లి, సంపుటం, జాజులపేట గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు. మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని బీఎల్ఓలు గ్రామాల్లోని ఓటర్లకు పోలింగ్ చిట్టీలను అందజేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీవో బాపురావు, ఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు.

కారుకు ఓటేసి కోనప్పను గెలిపించాలి

నవతెలంగాణ-కౌటాల

కారుకు ఓటేసి కోనప్పను ఆశీర్వదించాలని ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దనుర్కర్ వసంత్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని న్యూవ్ కాలనీలో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోలోని పథకాల గురించి ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆదె వసంత్‌రావు ఆధ్వర్యంలో గడపగడపకు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్‌గా స్వామి

నవతెలంగాణ-తాండూర్

తెలంగాణలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర క్యాంపెయినింగ్ జాయింట్ కన్వీనర్‌గా బెల్లంపల్లి నియోజకవర్గ నాయకుడు నాతరి స్వామిని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఉత్తరులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చెసిన పెద్దపెల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి మోహన్‌జోషి , మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం వినోద్ వెంకట్‌స్వామి, జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని కుస్లీ గ్రామంలో బుధవారం అక్రమ మద్యం పట్టుబడింది. సీసీఎస్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై రవీందర్ సిబ్బందితో కలిసి గ్రామంలో సోదాలు నిర్వహించారు. సూర దేవేందర్ అనే వ్యక్తి తన ఇంటి ముందర లైసెన్స్, అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్నట్టు గుర్తించారు. విచారించగా అనుమతులు లేవని విషయాన్ని తెలుసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నట్టు సీఐ మల్లేష్ తెలిపారు. 17 లీటర్ల మద్యం స్వాదీన పరుకున్నామని, దీని విలువ రూ.17,280 ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్సై రవీందర్ తెలిపారు.



పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది



నవతెలంగాణ-కుభీర్


పేదలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విలాస్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిపెల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల నుంచి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, దళితులకు దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు వంటి పథకాలు అందకుండా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ, రైతు బంధు, విద్య భరోసా, చేయూత పెన్షన్, ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిద్ ఖాన్, విలాస్ ఉన్నారు.

హోం ఓటింగ్ ప్రారంభం

నవతెలంగాణ-నిర్మల్

ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు దాటిన వృద్దులు, దివ్యాంగుల కోసం హోం ఓటింగ్‌ను తీసుకువచ్చారు. 12-డి ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, వయోవృద్దులకు ఇంటి నుంచే ఓటేసే అవకాశం కల్పించారు. బుధవారం నుంచి ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో 468 మంది దివ్యాంగులు, వయోవృద్దులు దరఖాస్తులు చేసుకున్నట్లు పేర్కొన్నారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తొలి రోజు 12 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ గెలుపు ఖాయమని మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. అధికారంలో వచ్చిన తరువాత చేపట్టే పథకాలు, మేనిఫేస్టోను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి రఫిక్ అహ్మద్, సర్పంచ్ కొండాపురం అనూష లక్ష్మణ్, ఖానాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని మంగ, మండల ప్రచార కార్యదర్శి ముబారక్ బీన్ మొహమ్మద్, కే రవి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్కే అహ్మద్, సీనియర్ నాయకులు చిట్టేటి ముత్తన్న, నల్లగొండ, సపవత్ రవి, గౌసోద్దిన్, ఎండీ కలీం పాల్గొన్నారు.

మార్పుకు కాంగ్రెస్ రావాలి



• ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-కడెం

తెలంగాణలో కుటుంబ పాలనలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, మొరిగూడెం, లక్ష్మీసాగర్, మద్దిపడగ, ఎలాగడప గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రజలకు ఆరు గ్యారంటీలను వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెవాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని గెలిపిస్తే రాబోయే రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని బొజ్జు పటేల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, తెలంగాణలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ యూత్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వాజీద్ ఖాన్, తాళ్లపెల్లి రమేష్, పడిగల భూషణ్, ఇస్రు, బాబ్లు, రహీం, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

జాన్సన్ నాయక్ గెలుపుకు కృషి చేయాలి

• ఏపీపీఎస్సీ బోర్డు మాజీ సభ్యుడు రవీందర్‌రావు



నవతెలంగాణ-కడెం

నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏపీపీఎస్సీ బోర్డు మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కల్లెడ, దోస్తనగర్, లక్ష్మీపూర్, నవాబ్ పేట్, అంబారిపేట్, పాండ్వాపూర్, ధర్మాజీపేట్ గ్రామాల్లో పర్యటించారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పలువురు ఆయన సమక్షంలో పలువురు చేశారు. అనంతరం మండలంలోని హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు మరమ్మత్తు పనులు చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత వర్షాకాలంలో దెబ్బతిన్న ప్రాజెక్టుపై ప్రాజెక్టు సేఫ్టీ అధికారులతో పూర్తి సర్వే చేయించామని, అధికారులు సూచించినట్టు అదనంగా గేట్లు నిర్మించి 6 టీఎంసీల నీరును విడుదలకు వీలయ్యేలా రూ. 600 కోట్లతో ప్రాజెక్టు మరమత్తు చేపడుతామన్నారు. 1958లో ప్రాజెక్టు నిర్మించినప్పుడు 65 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని, ఇప్పుడు దాదాపు 25 వేల ఎకరాలు ఎక్కువగా ప్రాజెక్టు దిగువన రైతులు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం చేస్తున్న బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

మూడు రోజుల్లో గుర్తింపు కార్డుల పంపిణీ



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీని మూడు రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీసీలో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో 7 లక్షల 23,389 ఓటర్లలో నిన్నటి వరకు 6లక్షల 35 వేల 23మంది ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన వాటిని త్వరలో పంపిణీ చేస్తామన్నారు. లక్ష 3వేల 829 ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, ఇంటి నుంచి ఓటింగ్ వేసేందుకు 14 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 923 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ బృందాలను నియమించామన్నారు. ర్యాండమైజేషన్, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

మండలంలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ తరపున నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కుచులపూర్, ఝరీ, కోడద్, ఉండం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తే మరిన్నీ పథకాలను అమలు చేస్తుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీ చంటి, సర్పంచులు, నాయకులు కరుణాకర్ రెడ్డి, దేవ్‌రావ్, ఆనంద్, రాంబాయి, కంది పోచ్చుబాయి నర్సింలు, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, వామన్, మహేష్, రవికాంత్, సుధాకర్, గంగారెడ్డి, భీమన్న, పల్లవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అత్యంత జనాదరణ కలిగిన పార్టీ బీఆర్ఎస్

- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాష్ట్రంలో అత్యంత జనాధరణ కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అందుకే యువత జాతీయ పార్టీలను వీడి చేరుతున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పలువురు మహిళలు యువకులతో పాటు బీజేపీలో కీలకంగా వ్యవహరించిన యువమోర్చా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పార్టీలో చేరగా ఎమ్మెల్యే రామన్న గులాబీ కండువాలతో వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సంక్షేమం, ఉపాధి కల్పన కోసం తమ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, వేలాది సంఖ్యలో యువత పార్టీలో చేరడమే అందుకు నిదర్శనమన్నారు. బీజేపీ యువతకు చేసిన మోసాన్ని గుర్తించారన్నారు. బీజేపీలో అత్యంత కీలకంగా వ్యవహరించిన యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాళ్లు భగత్ సంగీత, వందన, బీజేపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు అశాంత్, మార్కెట్ డైరెక్టరులు గేడాం రాము, లీలా వతి, సర్దార్, భాగ్యలక్ష్మి, రాజేందర్, మోహన్, రేవంత్, వామన్ రావు చేరడం శుభపరిణమని అన్నారు. పార్టీల కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు బీజేపీ, కాంగ్రెస్‌లు సమూచిత స్థానం ఇవ్వడం లేదన్నారు. వేలాది సంఖ్యలో చేరికలు కొనసాగుతుండడంతో ప్రతిపక్ష పార్టీలు గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్‌లు దక్కే పరిస్థితి లేదన్నారు. ఆరవై ఏండ్లకుపైగా పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేదని ఆరోపించారని, కానీ ప్రస్తుతం తమ పథకాలనే కాపీ చేసి మేనిఫేస్టోలుగా రూపొందించుకోవడం సిగ్గుచేటన్నారు. మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రానున్న ఏప్రిల్ మాసం నుండి ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వ పథకాలను ప్రజలు పొందుతారని జోస్యం చెప్పారు . ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, దుర్గం శేఖర్, క్యాతం శివకుమార్, బుట్టి శివకుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నార్నూర్

గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యుడు డా.రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని బాబేఝరి గ్రామపంచాయతీ పరిధిలోని మాంజరీ గ్రామంలో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాదపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ, బాలింతలకు టీకాలు ఇచ్చారు. చలికాల నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు పాటించాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇందులో సర్పంచ్ కైలేశ్వరి సాగర్, హెల్త్ సూపర్ వైజర్ చౌహన్ చరణ్ దాస్, వైద్య సిబ్బంది హిమబిందు, ఈశ్వరి, ఉష, గోకుల్, అంగన్వాడీ టీచర్ అమృత, ఆశా కార్యకర్త గంగుబాయి ఉన్నారు.

నిరుద్యోగులు సృష్టించే సునామీలో బీఆర్ఎస్ ఖతం

- నిరుద్యోగ చైతన్య యాత్ర రాష్ట్ర కన్వీనర్ డా. రియాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నిరుద్యోగులు సృష్టించే సునామీలో బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా కొట్టుకుపోవడం ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, నిరుద్యోగుల చైతన్య యాత్ర కన్వీనర్ ప్రొఫెసర్ డా. రియాజ్ అన్నారు. నిరుద్యోగులను జాగృతం చేసేందుకు ఉత్తర, దక్షిణ తెలంగాణ వ్యాప్తంగా నవంబర్ 15 నుంచి చేపట్టిన బస్సుయాత్ర బుధవారం ఆదిలాబాద్‌కు చేరుకుంది. గ్రంథాలయం వద్ద నిరుద్యోగులను, యువతను ఉద్దేశించి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల కల్పన ఉత్తిమాటే అయ్యిందని ఆరోపించారు. నిరుద్యోగ యువతను కేసీఆర్ సర్కార్ నమ్మించి నయవంచన చేశారన్నారు. ఎన్నికల్లో అందరూ ఏకమై తగినరీతిలో గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. అక్కడి నుండి అంబేద్కర్ చౌక్ వరకు బీఆర్ఎస్‌కు హటావో అంటూ కాంగ్రెస్‌కు లావో అంటూ నినదిస్తూ ర్యాలీ చేపట్టారు.



అంబేద్కర్ చౌక్‌లో మాట్లాడుతున్న జేఏసీ బస్సుయాత్ర కన్వీనర్

దశల వారీగా మాలీల డిమాండ్లు పరిష్కరిస్తాం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

దశలవారీగా మాలీల డిమాండ్లను పరిష్కారిస్తామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మాలీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 22 సంవత్సరాలుగా మాలీ కులస్తులు ఎస్టీ హోదా కోసం పోరాడుతున్నారని, 2002 నుండి వారి ఉద్యమాలను గమనిస్తూ వారికి అండగా నిలిచానని తెలిపారు. అసెంబ్లీలో మాలీల ఎస్టీ హోదా బిల్లు విషయంలో తాను ముఖ్యమంత్రితో మాట్లాడి అసెంబ్లీలో బిల్లు పాస్ అయ్యేలా చేశానని మాలీలకు ఎస్టీ హోదా వచ్చేంత వరకు తమ ప్రభుత్వం, తాను వెంట ఉంటానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మాలీలకు ఆత్మగౌరవ భవనాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పులే దంపతుల విగ్రహాలను స్థాపిస్తామని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగూరే, నాయకులు ధనుంజయ్, దారట్ల ఉత్తం, గజానన్ ప్రధాన్, వామన్, సోనులే కిషన్, దారెట్ల జనార్ధన్, శెండే విలాస్, రామ్ కిషన్ షిండే, మురళీధర్ నాగోషే, అంబాదాస్ శెండే, బెల్లపు వినోద్, దాసు షెండే, శీను ఆచారి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ విజయం తథ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్

నవతెలంగాణ-తాంసి

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో విడుదల చేసిన మేనిఫెస్టోతో విజయం తథ్యమని బోథ్ నియోజకవర్గ అభ్యర్థి అడే గజేందర్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని పిప్పాల్‌కోటి, నిపాని, భీంపూర్, గొన ధనోర, వాడూర్, ఆర్లి-టీ, అంతర్గాం గ్రామాల్లో మండల నాయకులతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నిపాని గ్రామానికి చెందిన వార్డ్ సభ్యుడు పంజాబ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు అడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వాదించాలని కోరారు. భీంపూర్ నుండి కరంజి వరకు రోడ్డు అద్వానంగా ఉన్న అధికారంలో ఉన్న నాయకులకు కనబడంలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఈ రోడ్డు సౌకర్యాన్ని కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అశోక్, తలమడుగు జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, నాయకులు రాజేశ్వర్, రమేష్, ఖాసీం, వెంకట్ రెడ్డి, సుదర్శన్, అన్ను పటేల్, నారాయణ, రామన్న యాదవ్, వెంకన్న పాల్గొన్నారు.



పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో ఖాళీగా ఉన్న పీజీ వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టుల్లో విద్యార్థులు తక్షణ ప్రవేశాలు(స్పాట్ అడ్మిషన్లు) పొందవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీపీ గేట్ పరీక్ష రాయకపోయినా డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు ఈనెల 25వ తేదీలోపు కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చని సూచించారు.

ఆసక్తిగల విద్యార్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో కళాశాల పీజీ కోఆర్డినేటర్ జటంగుల విజయ్ కుమార్ సెల్ నంబర్ 7013268976ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటు ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

26న బెల్లూరి అయ్యప్ప ఆలయంలో ఆరట్టు మహోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఈనెల 26న ఆరట్టు మహోత్సవం నిర్వహించనున్నట్లు బెల్లూరి ఆయ్యప్ప ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుంబోజి సూర్యకాంత్, దాముక రవీందర్ తెలిపారు. బుధవారం ఆలయంలో ఆరట్టు ఉత్సవానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. అదే రోజు ఆలయంలో పూజలు నిర్వహించి పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంత్సరం కూడా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. గోపాలకృష్ణ మఠం నుంచి శోభయాత్రను మఠాధిపతి యోగనంద సరస్వతి ప్రారంభిస్తారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటి పెళ్లి శివప్రసాద్, సాయికృష్ణ దుబే, ఈర్ల సత్యనారాయణ, చందగణేష్, నరేష్ పాల్గొన్నారు.

అమ్మ నీకు పాదాభివందనాలు.. కారు గుర్తుకె ఓటు వేయమ్మా..

- అభిమాన నాయకుని కోసం జడ్పీటీసీ తాపత్రయం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం జోరందుకుంది. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పార్టీ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని గెలిపించాలి అని కోరుతు మండల కేంద్రంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ వృద్ధురాలి పాదభివందనాలు పెడుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. అభ్యర్థి గెలుపు కోసం తన వంతుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహీర్, బిట్లింగ్ నారాయణ, కల్లెడ భూమన్న, మల్లు, రజనీకాంత్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో టాస్క్ ట్రైనర్ కే. హనుమంతు ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్మూలన అనే అంశంపైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.అచ్చి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. వ్యర్థాల నుండి పర్యావరణం, మానవాళిని కాపాడే బాధ్యత నేటి విద్యార్థులపై ఉందన్నారు. వాటిని నిర్మూలించే విధానంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డా. ఎమ్. నర్సింగ్ రావు, మెంటర్ ఇమ్రాన్ అలీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి రాజారెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీఆర్ఎస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా జాడి రాజారెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న నియమించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయనకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామన్న నియామక పత్రాన్ని అందించారు. పార్టీ బలోపేతకం కోసం పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జాడి రాజారెడ్డి మాట్లాడుతూ పందేండ్లు పార్టీకి సేవా చేస్తూన్నానని, నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలు అందించానని తెలిపారు. తనను గుర్తించి నమ్మకంతో పదవీతో గౌరవించినందుకు ఎమ్మెల్యే రామన్నకు రుణపడి ఉంటానన్నారు. తనకు పదవీ రావడానికి సహకరించిన డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి, దుర్గం ట్రస్ట్ ఛైర్మెన్ దుర్గం శేఖర్, దుర్గం నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జాహీర్ రంజానీ, పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, శివకుమార్, ప్రశాంత్ వాఘ్మారే, సాయి పాల్గొన్నారు.



జోగు రామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు. బుధవారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్నూరు కాపు అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ పది, కాంగ్రెస్ నాలుగు, బీజేపీ ఆరు స్థానాలు కేటాయించిందన్నారు. 20 మంది కాపులు ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తున్నారని పార్టీలకతీతంగా సామాజికవర్గ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ తీర్మాణించిందన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో కాపు అభ్యర్థుల ప్రచారం కోసం నియోజకవర్గానికి రావడం జరిగిందన్నారు. తమ సామాజికవర్గ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కాపులు గ్రామస్థాయి నుండి నియోజకవర్గస్థాయిలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం ఎమ్మెల్యే జోగు రామన్నకే కాపు సామాజిక వర్గం నుంచి బీఆర్ఎస్ టికెట్ లభించిందని పేర్కొన్నారు. అందుకు గాను ప్రతి కాపు పార్టీలకతీతంగా సమిష్టిగా కులానికి అనుకూలంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో రామన్నను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు తాలూకా అధ్యక్షులు కాళ్ళ విఠల్, ఉపాధ్యక్షులు కమ్మల సంతోష్, కొరెడ్డి శంకర్, కార్యదర్శి ఒద్దరపు విఠల్, బోల్లు దేవిదాస్, కొండ గంగాధర్, కందుల రవీందర్, కందుల రాజేశ్వర్, శశికాంత్, సంతోష్, సాయిని రవి, కంటం శ్రీనివాస్, కొడిమెల వేణుగోపాల్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ అభివృద్దే పరమావధిగా సాగుతున్న బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోను వివరించారు. వార్డు పరిధిలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మేనిఫెస్టో ప్రజా హితమే లక్ష్యంగా హామీలను పొందుపరిచినట్టు వివరించారు. కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే జోగురామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరోవైపు ఎమ్మెల్యే జోగురామన్న సతీమణి జోగురమ శాంతినగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహిళలకు బొట్టు పెడుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా మహిళా నాయకురాళ్ల బీఆర్ఎస్ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిషు, దాసరి రమేష్, రంగినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

రజక, నాయీబ్రాహ్మణుల మద్దతు బీఆర్ఎస్‌కే

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

అసెంబ్లీ ఎన్నికల్లో కుల వృత్తుల వారికి ప్రధాన్య ఇచ్చిన బీఆర్ఎస్, ఆ పార్టీ అభ్యర్థి జోగు రామన్నకు తమ మద్దతు ఉంటుందని రజక నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ అన్నారు. బుధవారం స్థానిక ఎలక్ట్రానిక్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్‌తోనే రజక నాయిబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమన్నారు. కుల వృత్తి చేసుకునే ప్రతి రజక నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రజక నాయి బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్యకు రూ. 20లక్షల ఆర్థిక సహాయం, 214 బీసీ గురుకులాలు, బీసీ స్టడీ సర్కిళ్ల నిర్మాణం, వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తమ మద్దతును కేసీఆర్‌కు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా గౌరవాధ్యక్షుడు అజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ శాతల నరేందర్, ఏలూరి రాకేష్, ఆదిమూల హరీష్, మైలారం శ్రీనివాస్, ఎడిపెల్లి సందీప్ పాల్గొన్నారు.



బీజేపీ, కాంగ్రెస్‌ల మోసపూరిత మాటలు నమ్మొద్దు



ప్రచారంలో భాగంగా పండ్ల వ్యాపారితో మాట్లాడుతున్న అనిల్ జాదవ్

నవతెలంగాణ-బోథ్

కేవలం ఎన్నికల సమయంలో వచ్చి మోసపూరిత హామీలు, వాగ్దనాలు చేసే బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ అన్నారు. బుధవారం మండలంలోని సోనాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుస్తు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అడిగారు. అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలతో పాటు మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను సమానంగా చూశారని తెలిపారు. సొనాలను మండల కేంద్రంగా ప్రకటించి ప్రజలకు పాలన సౌలభ్యం కల్పించారన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి ఇది చేస్తాం.. అది చేస్తామని చెప్పే బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మవద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మేజార్టీతో తనను గెలించాలని అభ్యర్థించారు. అధికారంలో ఉన్న సమయంలో ఏం చేశారని ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. అక్కడి మండలంలోని కౌట-కే గ్రామంలో వివిధ కుల సంఘాల పెద్దలను కలిసి తనను ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గోడం నగేష్, ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు సురేందర్ యాదవ్, దేవేందర్, జుగాది రావు, విజయ్, రాజేశ్వర్, సదానందం, ఈర్ల అఖిల్, హరిష్, సుగుణాకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం నవంబర్, 23 2023

చట్టాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రెబ్బెన

బాలికలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇన్‌చార్జి సునీత పాఠశాల విద్యార్థినిలతో అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌చార్జి సునీత మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంలకు ఎవరైన గురైనట్టయితే వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నెంబర్ 8712670564ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.విజయరాణి, ఉపాధ్యాయులు, యాజమాన్యం, షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

ఆస్పత్రిని పరిశీలించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ



నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం ఆసిఫాబాద్ జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సుధాకర్ నాయక్ ఆకాస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, టీబీ, మలేరియాపై ప్రత్యేక దృష్టి సారించి వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ వినయ్, వైద్యసిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

● ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న జరుగనున్న పోలింగ్‌కు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్ అన్నారు. బుధవారం సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోగల నజ్రుల్‌నగర్, ఈజ్‌గాం, భట్టుపల్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సిర్పూర్ నియోజకవర్గంలో 294 పోలింగ్ కేంద్రాలు, ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో 305 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌కు ఆయా పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్



సరఫరా ఇతరత్రా సౌకర్యాలు కల్పించడంతో పాటు విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ పద్మ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లూరు ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకాస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌళిక వసతులు, విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థుల నైపుణ్యాలను ఆమె పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను ఆమె పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కిచెన్, డైనింగ్‌హాల్ కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆమెతో పాటు అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉద్ధవ్, ఏటీడీఓ కమర్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయుడు అశోక్‌కుమార్ ఉన్నారు.

బోధనలో వర్క్ బుక్, టీచింగ్ డైరీని ఉపయోగించాలి

● జిల్లా విద్యాధికారి పార్సి అశోక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయులు బోధనలో వర్క్ బుక్, టీచింగ్ డైరీని ఉపయోగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్ అన్నారు. మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మోతుగూడ, ప్రాథమిక పాఠశాల ఆర్‌ఆర్ కాలనీ, అప్పపెల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని పరిశీలించి, పథకంకు సంబంధించి 'ఎఫ్‌ఆర్‌ఎస్' యాప్‌లో వివరాలు నమోదు చేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధిస్తున్న పాఠ్యాంశాలను అభ్యసన దీపికలతో అనుసంధానం చేసి ఉపాధ్యాయులు బోధించాలన్నారు. పాఠ్యాంశ బోధనలో వెనుకబడి ఉన్న ఉపాధ్యాయుల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయులు బోధనా తీరుని పరిశీలించాలని కోరారు. ప్రతిరోజు అల్పాహార పథకం ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు కార్యక్రమం, విద్యార్థుల హాజరు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు అయిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం అందించే లబ్ది పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్, కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ కటకం మధుకర్, ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, సిసిఓ అనుప్‌కుమార్, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సివిల్ సర్వీసెస్ పరీక్షలపై కళాశాలలోని కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా న్యాయవాది, కెరీర్ అడ్వైజర్ టి.రోసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ అనేది దేశంలోనే ప్రజలతో సంబంధం కలిగిన ఒక అత్యుత్తమ ఉద్యోగమన్నారు. సివిల్స్‌కు సిద్ధమవుతున్న డిగ్రీ విద్యార్థులు సమాజం పట్ల సంస్కృతి పట్ల ఒక స్పష్టమైన అవగాహన కలిగి





ఉండాలని సూచించారు. డిగ్రీ నుండే ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే సాధారణ విద్యార్థులు కూడా సివిల్ సర్వీసెస్‌కి ఎంపిక కావచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డిగ్రీ నుంచి ఆయా పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తూ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది రోసిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయానికి వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి.జనార్ధన్, ఇ.శారద, డాక్టర్ టేమాజీ, సంతోష్, మహాలక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ముధోల్

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని అష్ట, బ్రాహ్మణగావ్, రువ్వి, బోరిగాం, కారేగాం, విట్టొలి, విట్టొలి తండా, వాడ్తల్, చింతకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో రాగానే ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను అమలు చేస్తామన్నారు. ఒక్కసారి ఆశీర్వాదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ నాథ్‌రెడ్డి, కిషన్ పటేల్, మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, కిషన్ పాతంగే, గోవింద్ పటేల్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రామ్‌నాథ్ నాయక్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరి రావు అన్నారు. మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీల పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడుతూ నిరుపేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ నిరుపేదల పక్షాన నిలుస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు విసుగుచెందారని, కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. దీవించాలని కోరారు. ఈ సారి తనను దివించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

నవతెలంగాణ
మంచిర్యాల
గురువారం నవంబర్ 23, 2023

సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-రెబ్బెన
బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. దీంతో కార్మికులు 2021 వరకు ప్రతి నెల వేతనం నుండి పొదుపు చేసుకున్న నగదు వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి తమ డిపార్టుమెంట్లలో పాస్ పుస్తకాలను తీసుకోవాలని బెల్లంపల్లి యాజమాన్యం తెలిపారు.

కలమడుగు ప్రభుత్వ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-జన్నారం
మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి ఆకస్మికంగా అతనికి చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న బోధన పద్ధతులపై ఆరా తీశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతిలో ఉన్న అందరూ విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. గణిత భౌతిక రసాయన శాస్త్రాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. బోధన పద్ధతులు బాగున్నాయని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసయ్య పాల్గొన్నారు.

వివేక్‌కు ఓటమి భయం పట్టుకుంది

● చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్
వివేక్ వెంకటస్వామికి ఓటమి భయం పట్టుకుందని, నిన్న తండ్రి లాంటి కేసీఆర్‌పై వివేక్ మాట్లాడిన దురుసు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు. బుధవారం మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించి పది సంవత్సరాలు తెలంగాణను పరిపాలించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజలను ఏకోన్ముఖంగా ఒక తాటిపై తీసుకువచ్చి 1969లో సాధ్యం కాని తెలంగాణను ఢిల్లీ మెడలు వంచి సాధించారని అన్నారు. వివేక్‌కి ఓటమి భయం పట్టుకుందని వారి తండ్రి వెంకటస్వామి మరణించినప్పుడు వారి శవాన్ని గాంధీభవన్‌కి కూడా తీసుకురాకుండా అవమానించారని కాని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించడమే కాకుండా ఆయన జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి గొప్ప వ్యక్తిని దూషించడానికి వివేక్ నోరెలా వచ్చిందని అన్నారు. సోషల్ మీడియాలో కేసీఆర్‌పై, నాపై అడ్డగోలుగా విమర్శిస్తున్నారని ఫేక్ వీడియోలు, మార్ఫింగ్ ఫోటోలతో మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వివేక్, అతని కుటుంబ సభ్యులు, ఆయన సొంత మీడియాలో అడ్డగోలుగా ఆరోపణలు చేసినా సహిస్తున్నామని వీటిని ప్రజలు గమనించాలని అన్నారు. నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా డబ్బు సంచులతో, నోట్ల కట్టలతో మా లీడర్లను కొంటున్నారు. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ధన రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ నుంచి ఆర్టీజీఎస్ ద్వారా విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు రూ. 8 కోట్లు బదిలీ చేసింది వాస్తవం కాదా, ఇటీవల 50 లక్షలను చెన్నూరుకు తరలిస్తూ ఆధారాలతో సహా దొరికిన విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన జూనియర్ ఎగ్జిక్యూటివ్ కంజుల రవి కిషోర్, వెలుగు పత్రిక మార్కెటింగ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ముదిగంటి ప్రేమ్ కుమార్‌లను పోలీసులు అరెస్టు చేసింది వాస్తవం కాదాఅని ప్రశ్నించారు. నిజంగా తప్పు చేయకపోతే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చే ఒకటి రెండు రోజుల్లో లీడర్ల కొనుగోలు వ్యవహారాన్ని ప్రజాక్షేత్రంలో ఉంచుతామని హెచ్చరించారు. బీజేపీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా, పబ్లిసిటీ కమిటీ చైర్మన్‌గా ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరారని చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్

పట్టణంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్
చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ 22 వార్డులల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరు పెంచారు. స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి గంటలమ్మా-మూర్తి ఆధ్వర్యంలో బిజోన్ సెంటర్ రాంనగర్‌లో మహిళలు భారీ ర్యాలీ, ప్రచారం నిర్వహించారు. మహిళలు నృత్యాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పథకాలు వివరిస్తూ, ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించి కేసీఆర్‌ను సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎల్‌పీఓ

నవతెలంగాణ-తాండూర్
మండలంలోని పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి డీఎల్‌పీఓ ఫణీంధర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు వచ్చే అధికారులకు అన్ని సౌకర్యాలు చేకూర్చాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్‌కు సూచించారు. ద్వారకాపూర్ పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో రాజీనామాల పర్వం

● ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కూటికల వెంకటస్వామి



నవతెలంగాణ-కెరమెరి
ఇటీవల కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ రాథోడ్ శేషారావు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వారం రోజుల వ్యవధిలోనే మరో నాయకుడు మండల ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి కూటికల వెంకటస్వామి రాజీనామా చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసినప్పటికీ సరైన గుర్తింపులేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్షేత్ర స్థాయిలో గెలుపు కోసం పని చేస్తున్న వారిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల లోపు మరింత మంది నాయకులు కాంగ్రెస్‌ను వీడనున్నట్లు తెలిపారు. తన రాజీనామ పత్రాన్ని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాస్తాం పొశంకు పంపించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జైపూర్
వరి ధాన్యం పండించిన రైతులు దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సధ్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి గంగాధర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్‌లో డీసీఎంఎస్ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా కొనుగోలు కేంద్రాలకు తరలించే వరి ధాన్యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తేమ శాతం 17కు మించకుండా చూసుకోవాలని కోరారు. వరి పంటల సాగు విస్తీర్ణం దృష్యా రైతుల సౌకర్యార్థం గ్రామాల పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో కొనుగోలు చేస్తున్న ఏ గ్రేడ్ వరి ధాన్యం రూ.2,203 కామన్ గ్రేడ్ వరి ధాన్యం రూ.2,183 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సివిల్ సప్లై కార్యాలయం సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రాజబాబు, రమేష్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.



కార్మిక సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్
పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిలో సింగరేణి కార్మిక సమస్యలను పరిష్కరించే వారికే ఓటు వేయండని మందమర్రి బ్రాంచ్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఎస్.వెంకటస్వామి కరపత్రాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు అపరిస్కృత సమస్యలతో పాటు సొంతింటి కలను నెరవేర్చే వారికే ఓటు వేయాలని కోరుతూ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. తప్పకుండా అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు.



అట్టహాసంగా ముగిసిన క్రీడా పోటీలు

- విజేతలకు ట్రోఫీలను అందించిన ఆర్టీసీ ఆర్ఎం



గెలుపొందిన జట్టుతో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి జిల్లా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ముగిశాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, చెస్ క్రీడల్లో రెండు రోజులపాటు జరుగగా బుధవారంతో ముగిశాయి. విజేతలుగా నిలిచిన జట్టుకు ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజతో కలిసి సర్టిఫికెట్‌లు, ట్రోఫీ అందించారు. ఈ క్రీడల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి, నిర్మల్, మంచిర్యాల, ఉట్నూరు, ఆదిలాబాద్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినీవిద్యార్థులు పోటీపడ్డారు. గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. బాలికల విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ బెల్లంపల్లి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఆదిలాబాద్ పాలిటెక్నిక్, బాలుర విభాగంలో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫిలను ఉట్నూరు పాలిటెక్నిక్ కళాశాలలు గెలుచుకున్నాయి. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సోలోమన్ అన్నారు. క్రీడలతో పాటు మానసిక ఆరోగ్యం సైతం పెంపొందుతుందన్నారు. గెలుపోటములు సహజమని, కీడ్ర స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు రాజ్ కుమార్, వీరస్వామి, సుజయ్, రాజన్న, సురేష్, పరిపాలన అధికారి రాజేష్, వ్యాయామ అధ్యాపకులు కుమారస్వామి, అధ్యాపకులు ప్రవీణ్, గజానంద్ రావు, రామేశ్వర్ రెడ్డి, సుధాకర్, రవి కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ రైతు వ్యతిరేక పార్టీలు

- ఓటుతో బుద్ధి చెప్పాలి : మంత్రి ఐకేరెడ్డి



ప్రచారంలో భాగంగా వృద్ధులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఐకేరెడ్డి

నవతెలంగాణ-సారంగాపూర్

కాంగ్రెస్, బీజేపీ రైతు వ్యతిరేక పార్టీలని ఈ ఎన్నికల్లో వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చించోలి-బి, ధని, జాం, సారంగాపూర్‌లో మంత్రి పర్యాటించారు. ఓటర్లను కలుస్తూ బీజేపీ, కాంగ్రెస్ మోసాలతో పాటు బీఆర్ఎస్ చేసిన అభివృద్దిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉతూ వ్యవసాయ మోటర్లకు మీటర్ల బిగింపు బకాయిలాపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేస్తే, మీటర్లు పెట్టనివ్వనని సీఎం కేసీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. కేంద్రాన్ని ఎదురించి రైతుల పక్షాన నాలబడ్డ ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి రావాల్సిన రూ. 25 వేల కోట్లు నిధులను నిలిపేసిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంటు ఎందుకు అందించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు చీకట్లలో గడిపారని, వ్యవసాయానికి విద్యుత్ అందించలేదని తెలిపారు. విత్తనాల కోసం, కరెంట్ కోసం ధర్నాలు చేసి పోలీస్ స్టేషన్లకు పోయిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. రైతులు బాగుపడుతుంటే చూడలేని వారికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు నల్ల వెంకట్ రాం, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి,ఏఎంసీ ఛైర్మెన్ ఆశ్రిత రెడ్డి, అడేల్లి ఆలయ ఛైర్మెన్ చందు, సొసైటీ ఛైర్మెన్ మాణిక్ రెడ్డి, సర్పంచులు చాట్ల లక్ష్మీ, మురళీ కృష్ణ, సుజాత నర్సారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మాధవ్ రావు, నాయకులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ డబ్బులకు టికెట్ అమ్ముకుంది

- రెబల్‌గా పోటీలో ఉన్నాం.. ప్రజలు ఆశీర్వదించాలి



ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి సంజీవ్‌రెడ్డి, సాజిద్‌ఖాన్, సుజాత

నవతెలంగాణ-బేల

పార్టీని నమ్ముకొని కష్ట సమయంలో ముందుండి నడిపించిన తమను కాదని అమెరికా నుంచి వచ్చిన వ్యక్తికి డబ్బులకు అమ్ముడుబోయి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని, అందుకే సేవే లక్ష్యంగా తాము రెబల్‌గా సంజీవ్ రెడ్డిని పోటీలో ఉన్నారని ప్రజలు తమను ఆశీర్వాదించాలని మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత అన్నారు. బుధవారం మండలంలోని సైద్‌పూర్, జమ్ని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థి సంజీవ్‌రెడ్డితో కలిసి పర్యటించారు. పార్టీ ఎలా వారిని నమ్మించి మోసం చేసిందో ప్రజలకు వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని కష్ట సమయంలో ముందుండి నడిపించామన్నారు. తమ ముగ్గురిలో ఎవరికి టికెట్టు ఇచ్చిన సమ్మతమేనని చెప్పిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డబ్బులకు అమ్ముడుబోయి అమెరికా నుంచి వ్యక్తికి టికెట్ ఇచ్చారన్నారు. దివంగత నాయకుడు సీఆర్ఆర్ ఆశయాలతో వారసుడుగా సంజీవ్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. ప్రజలు ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మంత్రి కేటీఆర్ హామీ

- బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్



నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుధవారం ఇంధన్‌పల్లి, మర్రిగూడ, టీజీపల్లి, దేవునిగూడ, కిష్టాపూర్, కవ్వాల్, బంగారుతండా, సోనాపూర్‌తండా, హాస్టల్‌తండా, కొత్తూరు పల్లె, కామన్‌పల్లి, చర్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి మంత్రి తారక రామారావు హామీ ఇచ్చారన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ప్రతి గృహిణికి రూ.3వేల నగదు అందిస్తామన్నారు. వికలాంగుల పెన్షన్ నెమ్మది నెమ్మదిగా రూ.5000 వరకు ఇస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్ధన్, ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావు, జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న పాల్గొన్నారు.

కటింగ్ చేస్తూ వైస్ ఎంపీపీ ప్రచారం

మండలంలోని చింతగూడ గ్రామంలో బుధవారం వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ తన అనుచరులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కటింగ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

వార్డుల్లో ఎమ్మెల్యే రామన్నకు అపూర్వ స్వాగతం



ప్రచారంలో భాగంగా రామన్నకు స్వాగతం పలుకున్న కాలనీ వాసులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జోగు రామన్నకు అపూర్వ స్వాగతం లభించింది. అభిమాన నాయకుడిపై పూల వర్షం కురిపిస్తూ కాలనీలలోకి ఘనంగా ఆహ్వానిస్తున్నారు. అడుగడుగునా జై తెలంగాణ జై జోగు రామన్న నినాదాలతో బ్రహ్మరథం పట్టారు. భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలతో పట్టణ వీధులు గులాబి మయంగా మారాయి. రణదీవేనగర్, గాంధీనగర్, భాగ్యనగర్, క్రాంతినగర్, తిలక్‌నగర్‌లలో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యేకు మహిళలు తిలకం దిద్దుతూ స్వాగతం పలికారు. కాలనీలకు వచ్చిన ఆయనకు పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ గీతాలకు అనుగుణంగా కార్యకర్తలు, నాయకులూ ఉత్సాహంగా నృత్యాలు చేయడంతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ బీసీ నాయకుడైన బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. బండి సంజయ్ సైతం బీసీల సంక్షేమం గురించి ప్రచారాల్లో వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాల అసమర్థ పాలనతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయడానికి అనేక బృహత్తర పథకలను అమలు చేశామని, వాటిని దిగ్విజయంగా అమలు చేయడంతోనే ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మంచికట్ల ఆశమ్మ, కౌన్సిలర్లు కొండ మీనా గణేష్, అశోక్ స్వామి, సంద నర్సింగ్, కోవ రవి, సంజయ్, సలీం పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా కాలనీలో మహిళల స్వాగతం

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిటైర్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, కిష్టయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్‌కు చెందిన శరత్ మాక్సీ విజన్ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు చేస్తారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.